క్లుప్తంగా

క్షీరాభిషేకం



నర్సంపేట : కుల సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం సంతోషకరమని విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం అధ్యక్షుడు దేవోజు సదానందం అన్నారు. ఈ మేరకు సీఎం కేసీఆర్, ప్రొఫెసర్ జయశంకర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు సోమవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సుదర్శన్, వెంకట్‌నారాయణ, బ్రహ్మాచారి, వీరాచారి, కృష్ణమూర్తి, చందర్, నర్సింహాచారి, వెంకన్న, బ్రహ్మాచారి, కవిత, రజిత, రేణుక, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు..



చెన్నారావుపేట : మండలంలోని ఖాదర్‌పేట నుంచి కోరంకుంట తండా వరకు బీటీ రోడ్డు మంజూరు కావడంతో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు గొల్లపల్లి సర్పంచ్ బానోత్ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ఖాదర్‌పేట నుంచి గొల్లపల్లి మీదుగా కోరంకుంట తండా వరకు 3.50 కిలోమీటర్ల రోడ్డు రూ.1.50 కోట్లు మంజూరయ్యాయన్నారు.కార్యక్రమంలో కన్నె విజేందర్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా వీరేశం



గీసుకొండ : గీసుకొండ ఎంపీడీఓగా నాగంపల్లి వీరేశం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా వేంసూరు నుంచి ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. గీసుకొండ ఎంపీడీఓగా పనిచేసిన గద్దం రమేష్ ఖమ్మం జిల్లాకు బదిలీ అయ్యారు. ఎంపీఓ ఆడెపు ప్రభాకర్, ఏపీఓ చంద్రకాంత్, కార్యాలయ సిబ్బంది, నాయకులు మర్యాద పూర్వకంగా ఆయనను కలిశారు. కాగా ఎంపీడీఓ కొమ్మాల లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించి పూజలు చేశారు.

ట్రాక్టర్ ఇంజన్ ధ్వంసం

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్‌కు చెందిన ఉపసర్పంచ్ కుదురుపాక రాములు తన ట్రాక్టర్‌ను ఆదివారం సాయంత్రం పనులు చేసి వ్యవసాయ బావి వద్ద పెట్టి వచ్చారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి ట్రాక్టర్ ఇంజన్ భాగాన్ని ధ్వంసం చేశారు. సోమవారం ఉదయం ట్రాక్టర్ వద్దకు వెళ్లి చూడగా ఇంజన్ ముందు భాగాన్ని ధ్వంసం చేసినట్లు గుర్తించాడు. వెంటనే ఖానాపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదే విషయంపై ఎస్సై తిరుపతిని వివరణ కోరగా ఫిర్యాదు అందిందని విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక

గీసుకొండ : మండలంలోని ఆరెపల్లికి చెందిన పలువురు సోమవారం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, ఎంపీపీ బీమగాని సౌజన్య, జిల్లా నాయకులు చాడ కొమురారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు సన్నూరులో దోపోత్సవం



రాయపర్తి : మండలంలోని సన్నూరు వెంకటేశ్వరపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం పలు పూజ కార్యక్రమాలను నిర్వహించారు. నేడు నిత్యహోమం , బలిహరణ, కాళింగ మర్ధనసేవ, సాయంత్రం గజవాహనసేవ, దోపు ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త కుందూరు రామకృష్ణారెడ్డి, ఆలయ ప్రధానార్చకులు తెలిపారు.

వినియోగించుకోవాలి..

వర్ధన్నపేట : మండలంలోని కట్ర్యాలలో సోమవారం రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ గుజ్జ సంపత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీఓ ధనలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ అన్వేష్, ఉప సర్పంచ్ మహేష్, పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంగెం : కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సర్పంచ్ రావిపాటి ఏకాంబ్రం అన్నారు. సోమవారం మండలంలోని గాంధీనగర్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ అరవింద్ రాజు, వైద్య సిబ్బంది సత్యరాజ్, ఉపేంద్రమ్మ, కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ సరికాదు



దుగ్గొండి: ఎస్‌బీఐ ఎదుట ధర్నా..



నర్సంపేట: ఎల్‌ఐసీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట : ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సరికాదని కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి అన్నారు. ఈ మేరకు ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఎల్‌ఐసీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తోందన్నారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో మధ్య తరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. ఆదాని, అంబానీ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్‌ఐసీ, రైల్వేస్, విమానయానం, పోస్టల్, బ్యాంకులు, బొగ్గుబావులు, విద్యుత్‌శక్తి ప్లాంట్లు లాభదాయకమైన సంస్థలను ప్రైవేటీకరణ చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. కాగా ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎస్సై రవీందర్ ఆధ్వర్యంలో ధర్నా విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలాయి శ్రీనివాస్, లక్ష్మణ్‌నాయక్, గోపాల్ నాయక్, కౌన్సిలర్లు విజయ్‌కమార్, వినోదసాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని ధర్నా

దుగ్గొండి : ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ వెంటనే పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బీఐ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము లక్ష్మయ్య, కొలిపాక బుచ్చయ్య, మనుబోతుల రవి, కామిశెట్టి రమేష్, చంద్రగిరి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న పెద్ది స్వప్న

నల్లబెల్లి : రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. ఈ మేరకు మండలంలోని బజ్జుతండా శివారు చిన్నతండాలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను డివిజనల్ ఇంజనీరింగ్ అధికారి జాటోత్ హర్షితో కలిసి ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతుల విజ్ఞప్తి మేరకు రెండు నెలల్లో నల్లబెల్లి మండలంలో రూ.2.13 కోట్ల నిధులతో 18 ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు విద్యుత్ స్తంభాలు, లైన్స్ ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు తెలిపారు. సకాలంలో పనులు పూర్తి చేసేందుకు సహకరించిన విద్యుత్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. అనంతరం బజ్జుతండాలో రూ.30 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ ఊడుగుల సునీతతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో చలపతిరావు, తిరుపతి, శ్రీలత, సత్యనారాయణస్వామి, బానోత్ సారంగపాణి, ఉదయ్ సింగ్, సర్పంచ్ జాటోత్ పద్మ, లక్ష్మి, శ్రీకాంత్, జీవ్లా పాల్గొన్నారు.

బీటీ రోడ్లకు నిధులు మంజూరు

నర్సంపేట : నియోజకవర్గంలో బీటీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్టీ ఎస్‌డీఎఫ్ నుంచి నియోజకవర్గానికి 97.9 కిలో మీటర్ల పొడవు గల బీటీ రోడ్లు మంజూరైనట్లు తెలిపారు. జీఓనంబర్‌లు 189, 29, 203ద్వారా రూ.53.4కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి సత్యవతి రాథోడ్‌ల ద్వారా నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. గిరిజన తండాల సమగ్రాభివృద్దే లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న దేవేందర్

దుగ్గొండి : ఇటీవల నర్సంపేటలో నిర్వహించిన కరాటే పోటీలలో గిర్నిబావిలో గల పూలే గురుకుల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి వివిధ విభాగాలలో గోల్డ్‌మెడల్స్ సాధించినట్లు ప్రిన్సిపాల్ దేవేందర్ సోమవారం తెలిపారు. ఈమేరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాలలో ఘనంగా సన్మానించారు. శిక్షణ ఇచ్చిన ఉస్మాన్ భాషాను శాలువాలు, పూలమాలలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమారాణి, సురేష్, కోటి, కిరణ్, రమేష్, అనిత, సునీత, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టులో..

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారం జెడ్పీ ఉన్నతపాఠశాల టెస్ట్ విద్యార్థులు గోనె మల్లయ్య స్మారక టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచారు. ఈ టెస్టులో మొత్తం 1,100 మంది విద్యార్థులు పాల్గొనగా పాఠశాలకు చెందిన ఎండీ హజ్రత్ హస్లీమ్, వేములపల్లి విజ్ఞశ్రీ, మార్త సాయి చరణ్, కసుబాద నవ్యశ్రీ, ఎండి ముజాద్, బొల్లం శ్వేత మంచి ర్యాంకులతో విజేతలుగా నిలిచి, బహుమతులు సాధించారు. సోమవారం వీరిని హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

‘హక్కులను కాలరాస్తున్న చట్టాలు’



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఖానాపురం : ఏజెన్సీలోని దళిత, గిరిజన, ఆదివాసీ ప్రజల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న చట్టాలు వారి హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకుడు చిర్ర సూరి అన్నారు. ఈ మేరకు ప్రజాపంథా, ఏఐకేఎంఎస్‌ల ఆధ్వర్యంలో ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టాలను నిరసిస్తూ తహసీల్దార్ సుభాషిణికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆదివాసీ గిరిజన ప్రజలను అడవుల నుంచి వెళ్లగొట్టేందుకు కుట్రపూరితంగా అటవీ సంరక్షణ చట్టం -2022ను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. వెంటనే చట్టాన్ని రద్దు చేయాలని, లేనిచో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాడ అశోక్, అడ్డూరి రాజు, సారంగం, వెంకన్న, వీరారెడ్డి, రవి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

శ్రీనివాస్‌కు నంది అవార్డు

నర్సంపేట : తెలంగాణ బహుజన ఉద్యమ నాయకుడు డ్యాగల శ్రీనివాస్‌కు నంది అవార్డు లభించింది. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో తెలంగాణ ఉద్యమ, కవి గాయకులకు ఉత్తమ నంది అవార్డ్స్-2023కి పలువురిని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. ఇందులో భాగంగా నర్సంపేటకు చెందిన శ్రీనివాస్‌ను ఎంపిక చేయగా ఆదివారం రాత్రి అవార్డును అందుకున్నాడు.

పనులు వేగవంతం చేయాలి

సంగెం : జీపీ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని పీఆర్ డీఈ జ్ఞానేశ్వర్ అన్నారు. సోమవారం మండలంలోని గవిచర్ల పంచాయతీ భవన నిర్మాణ పనులను సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ రమేష్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు దొనికెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

పర్వతగిరి : బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతోందని పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డి పాదయాత్రకు సంఘీభావంగా మండల కేంద్రంలో సోమవారం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఎంపీటీసీ మహేంద్ర, నాయకులు రామచందర్, అనిల్‌రావు, గంగాధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

సంగెం : మండలంలోని తిమ్మాపూర్‌లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను, తీగరాజుపల్లిలో పల్లె దవాఖానా పనులను ఎంపీపీ కళావతి సోమవారం ప్రారంభించారు.

భూమి పూజ

నర్సంపేట : పట్టణంలోని 22వ డివిజన్ సాయినగర్‌లో కల్వర్టుల నిర్మాణానికి కౌన్సిలర్ వేముల సాంబయ్యగౌడ్ సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణాభివృద్ధిలో తనవంతుగా కృషి చేస్తానన్నారు. వార్డు డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు గంగాధర్, వంశీ, శ్రీనివాస్, సురేందర్, దేవేందర్, కార్తీక్, సాయిపటేల్, పైడయ్య, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన ద్వారం ప్రతిష్ఠాపన

వర్ధన్నపేట : మండలంలోని బండౌతపురంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయంలో సోమవారం ఆలయ ప్రధాన ద్వారం ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అన్నమనేని అప్పారావు మాట్లాడుతూ హిందూ సంస్కృతీ, సంప్రదాయాలను గౌరవిస్తూ భక్తి శ్రద్ధలతో భగవంతున్ని పూజించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, కమ్మగోని స్వామిరాయుడు, కొడగాని రాజేష్‌ఖన్నా, గోపాల్‌రావు, తూళ్ల కుమారస్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవం

గీసుకొండ : మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గోనె మల్లారెడ్డి, ఉపసర్పంచ్ గాదం శ్రీలత, వార్డు సభ్యులు, మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

క్యాలండర్ ఆవిష్కరణ

దుగ్గొండి : తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలండర్‌ను రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లో ఆవిష్కరించారని ముదిరాజ్ మహాసభ ఎన్నారై విభాగం రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజుకుమార్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి శ్రీనివాస్, అల్లుడు జగన్, బండి సతీష్, బొక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

నర్సంపేట : వేతనాలు పెంచాలని కోరుతూ నర్సంపేట డివిజన్ రైస్ మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. ఇందులో భాగంగా యూనియన్ కోశాధికారి బుచ్చిరాములు మాట్లాడారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, ఉపాధ్యక్షుడు కిరణ్, వెంకటరెడ్డి, కోటేశ్వర్, నర్సయ్య, శ్రీను, శరత్‌బాబు, సాంబయ్య, సురేందర్, యాకయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



చెన్నారావుపేట: పత్రాలు అందిస్తున్న మిత్రులు

చెన్నారావుపేట : మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన చిర్ర రాంబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో రాంబాబు పిల్లలు అనాథలుగా మిగిలారు. రాంబాబుతో పదో తరగతి వరకు చదువుకున్న(2000 బ్యాచ్) స్నేహితులు నర్సంపేట బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ దార్ల రాజేందర్, శ్రీకాంత్‌ల సహకారంతో చిర్ర కిన్సి పేరుమీద సుకన్య సమృద్ధి యోజన అకౌంట్‌లో రూ.65,000 ఫిక్స్ చేసి స్నేహం గొప్పతనాన్ని చాటారు. అందుకు సంబంధించిన పత్రాలను సోమవారం కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో అలువాల వీరేందర్, మెట్టు వేణుగోపాల్, వేములపల్లి సంతోష్, మిత్రులు ఉన్నారు.

అంత్యక్రియలకు సాయం

గీసుకొండ : మండల కేంద్రానికి చెందిన కొయ్యల ఎలీషా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది.కాగా ఆమె అంత్యక్రియల కోసం స్టేట్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ రూ.5వేల సాయం చేశారు. సర్పంచ్ దొడు బాబు, కర్ణకంటి రాంమూర్తి, నర్సయ్య, యాకూబ్, మనోజ్‌లు బాధితులకు సోమవారం నగదు అందించారు.

పరీక్ష పత్రాల మార్పుపై అవగాహన



నర్సంపేట: అవగాహన కల్పిస్తున్న కృష్ణమూర్తి

నర్సంపేట : పట్టణంలోని బాలుర హైస్కూల్లో నూతన ప్యాటర్న్ ప్రశ్నా పత్రముల మార్పుపై సోమవారం అవగాహన తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కామన్ ఎగ్జామ్ బోర్డు (డీసీఈబీ) కృష్ణమూర్తి సందర్శించారు. ఎస్ఎస్‌సీ ప్రశ్నా పత్రాల మార్పులపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ శ్రీధర్, ఎంఈఓ రత్నమాల, కాంప్లెక్స్ హెచ్ఎం వసుమతి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

నల్లబెల్లి : పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీసీఈబీ సెక్రెటరీ జి.కృష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్‌లో కొనసాగుతున్న పదో తరగతి పరీక్ష పత్రాల అవగాహన కార్యక్రమాన్ని ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. పరీక్ష పత్రాలు, నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం హెచ్ఎం రామస్వామితో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

‘రైతుల గోస పట్టించుకోని సర్కార్’



వర్ధన్నపేట: మాట్లాడుతున్న దేవేందర్‌రావు

నల్లబెల్లి : విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోయి రైతులు గోస పడుతున్న వారి సమస్యలను సర్కార్ పట్టించుకోవడంలేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల ఇన్‌చార్జ్ రేసు శ్రీనివాస్ ఆరోపించారు. మండల కేంద్రంలో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు గోస– బీజేపీ భరోసా యాత్ర ఒక్క రోజు దీక్ష కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రేవూరి నర్సింహారెడ్డి, వెంకటేశ్వర్లు, బొట్ల పవన్, వల్లే రమేష్, నాయకులు మామిండ్ల ఐలయ్య, వేముల రాజు, బానోత్ శివ, ఎండీ రఫీ, పాషబూ, హరిబాబు, మల్లారెడ్డి, భిక్షపతి, గణేష్, అశోక్‌రావు, నారాయణ పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

వర్ధన్నపేట : బీజేపీని బలోపేతం చేసి వర్ధన్నపేట నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురువేయాలని బీజేపీ మండల శక్తి ఇన్‌చార్జ్ బోయినపెల్లి దేవేందర్ రావు పిలుపునిచ్చారు. సోమవారం వర్ధన్నపేటలో శక్తి ఇన్‌చార్జ్‌లతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో నాయకులు ఐత రవికుమార్, కొండేటి సత్యం, తేజ్యా నాయక్, వెలమకంటి గిరిప్రసాద్, రామగిరి ప్రశాంత్, కొండేటి బాబు, విక్రమ్, సిద్దు, రవి తదితరులు పాల్గొన్నారు.

పాడె మోసి.. కంటతడి పెట్టిన మంత్రి



పాడె మోస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి : మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గుండె రామస్వామి సోమవారం మృతిచెందాడు. కాగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామానికి చేరుకొని కంటతడి పెట్టారు. దీంతో పాటు అతని పాడె మోస్తూ అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామస్వామి కుమారుడు తొర్రూరు మున్సిపాలిటీ మాజీ కమిషనర్ గుండె బాబును పరామర్శించి ఓదార్చారు. రామస్వామి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మంత్రి వెంట ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పూస మధు, సర్పంచ్ కర్ర సరిత, ఎంపీటీసీ ఉపేంద్ర, ఉపసర్పంచ్ కొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

మెళకువలు పాటిస్తే అధిక దిగుబడి



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏఓ శ్రీనివాస్

ఖానాపురం : పంటల సాగులో మెళకువలు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ అధికారి బోగ శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు మండలంలోని రంగాపురం, కొత్తూరు గ్రామాల్లో వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కజొన్న పంటలో భాస్వర మూలక లోపం కనిపిస్తుందన్నారు. నివారణకు డీఏపీ ఒక స్ప్రే పంపుకు 400గ్రాములు లేదా(19–19–19) 100గ్రాములను ఏదైనా కత్తెర పురుగు నివారణ మందుతో కలిపి ఐదు రోజుల విరామంతో రెండు సార్లు పిచికారీ చేయాలన్నారు. వరి నాటు వేసిన 25రోజుల లోపు ట్రీజి గుళికలు ఎకరానికి 8కిలోల చొప్పున ఇసుకతో కలిపి చల్లుకుంటే మొగి పురుగు, గొట్టాల తీవ్రత తగ్గనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంధ్య, రైతులు పాల్గొన్నారు.

11న మెగా లోక్ అదాలత్

పర్వతగిరి : వరంగల్ కోర్టులో ఈనెల 11న నిర్వహించే మెగా లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని ఎస్సై దేవేందర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రమాదాలు, గొడవలు, కొట్టుకున్న, చీటింగ్, చిట్‌ఫండ్, భూతగదా, వివాహ బంధం, చిన్న చిన్న దొంగతనాలకు సంబంధించిన కేసుల్లో రాజీ పడడానికి ఈ లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాజీ పడాలనుకునే వారు పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. పూర్తి వివరాలకు 87126 85242, 79011 37534ల ద్వారా తెలుసుకోవచ్చన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



నెక్కొండ: సమావేశంలో మాట్లాడుతున్న సూరయ్య



ఖానాపురం: పనులు ప్రారంభిస్తున్న ప్రతినిధులు

ఖానాపురం : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్ రావు అన్నారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ తండాకు, గ్రామాలకు బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణాలకు కోట్ల రూపాయల నిధులు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మండలానికి నూతనంగా 17కిలో మీటర్ల మేరకు బీటీ నిర్మాణాలకు రూ.9.48కోట్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌ల, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, సొసైటీ వైస్ చైర్మన్ వేణుకృష్ణ, కో ఆప్షన్ మెంబర్ మస్తాన్, సర్పంచ్‌లు బాలకిషన్, సుమన్, నాయకులు బంధారపు శ్రీనివాస్, అశోక్, ఉపేందర్‌రెడ్డి, నాగార్జున్‌రెడ్డి, వెన్ను పూర్ణచందర్, బాలునాయక్, సదర్‌లాల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మండలంలోని దబ్బీరుపేటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలమ్మ, ఎంపీటీసీ శంకర్, సొసైటీ డైరెక్టర్ రవీందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు..

నెక్కొండ : గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య అన్నారు. ఆర్అండ్‌బీ అతిథి గృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ప్రతి గిరిజన తండాకు రోడ్ల నిర్మాణాలకు రూ.22.08 లక్షల నిధులు మంజూరు చేశారన్నారు. దీంతో విద్య, వైద్యం, రవాణా సౌకర్యం మెరుగవడంతో గిరిజనులకు ఎంతో మేలు జరుగనుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, తాటిపెల్లి శివకుమార్, లావుడ్యా హరికిషన్, బొల్లెబోయిన వీరస్వామి, ఆవుల శ్రీనివాస్, బానోత్ రవి, భద్రమ్మ, లింగం, తదితరులు పాల్గొన్నారు.

‘జోడో’ యాత్రకు తరలిన నాయకులు



వర్ధన్నపేట: తరలివెళ్తున్న నాయకులు

వర్ధన్నపేట : టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్రకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు వర్ధన్నపేట పట్టణం నుంచి తరలి వెళ్లారు. పోశాల వెంకన్నగౌడ్, జక్కి శ్రీకాంత్, శ్రీనివాస రెడ్డి, గుంటి కుమారస్వామి, తాళ్లపెల్లి శ్రీనివాస్, కొండేటి బాలకృష్ణ, పుల్ల సుధాకర్, దాదాసాహెబ్ ఉన్నారు.

సంగెం : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తలపెట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్రకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం తరలివెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, ఆగపాటి రాజు, మెట్టుపల్లి భాస్కర్, నాయకులు గుండేటి శ్రీకర్, పులి సాంబయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.